కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 13 జూన్ 2026

## బాధితురాలు బ్యాంకు ముందు నిరసన



**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త:** బ్యాంకులో తాకట్టు పెట్టిన బంగారానికి డబ్బులు చెల్లించినా తనకు బంగారు ఇవ్వలేదని స్థానిక కెనరా బ్యాంకు ముందు మహిళ బైఠాయించి నిరసన వ్యక్తం చేసింది. వివరాలిలా వున్నాయి. మండలంలోని కావలిపల్లె పంచాయతీ మద్దిపట్లవాండ్లపల్లెకు చెందిన శివమ్మ అనే మహిళ ఏడాది క్రితం స్థానిక కెనరా బ్యాంకులో బంగారు తాకట్టుపెట్టి లోన్ తీసుకుంది. శుక్రవారం తన బంగారు విడిపించుకోవడానికి డబ్బులు చెల్లించింది. అయితే బంగారు తిరిగి ఇవ్వడానికి కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రిహానా నిరాకరించింది. దీంతో బాధితురాలు బ్యాంకు వద్ద బైఠాయించి తన బంగారు ఇచ్చేంత వరకు తిరిగి వెళ్ళేది లేదని నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలు, బ్యాంకు మేనేజర్తో మాట్లాడి ధర్నా విరమింపచేశారు. ఈ విషయంపై కెనరా బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రిహానాను వివరణ కోరగా శివమ్మ ఐదేళ్ల క్రితం వారి గ్రామానికి ఓ మహిళ ఆవు లోను పూరిటీ ఉందని, ఆ లోను క్లియర్ కానందున నగలు ఇవ్వలేదని వివరించారు.

## మదనపల్లి హైస్కూల్‌లో ఘనంగా బడి పిలుస్తోంది

### విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ



**మదనపల్లె క్రైం, జూన్ 12 ప్రభాతవార్త.** మదనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాల పునఃప్రారంభం కావడంతో క్యాంపస్ అంతా సందడిగా మారింది. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా పాఠశాలలో చేరిన నూతన విద్యార్థులకు ఘన స్వాగతం లభించింది. పాత విద్యార్థులు కొత్తగా వచ్చిన తమ తోటి విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందిస్తూ, ఆత్మీయంగా లోపలికి ఆహ్వానించారు. ఈ స్వాగత దృశ్యాలు పాఠశాలలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశా ఖాధికారి కె. సుబ్రహ్మణ్యం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను ఆయన విద్యార్థులకు స్వయంగా అందజేశారు. విద్యార్థులంతా ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ప్రభాకర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ సమస్య మా బాధ్యత

### ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలు తెలియజేయవచ్చు

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**రాయచోటి జూన్ 12 ప్రభాతవార్త** ఒక నియోజకవర్గం ఒక మండలం నాలుగు సందర్శనలు కార్యక్రమం శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై ఈరోజు అన్నమయ్య జిల్లా రాయచోటిలోని పాత కలెక్టర్( ఆర్డిఓ ) కార్యాలయంలో రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ: రైతుల యొక్క భూముల సమస్యలు ఏవైనా ఉంటే, ఆన్లైన్లో తప్పులు, ముటేషన్, 22 ఏ నిషేధిత జాబితాలో ఉన్నటువంటి, మరియు ఏ ఇతర భూ సమస్యలు పరిష్కారం కోసం తమ దృష్టికి తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు. అలాగే మండల కార్యాలయంలో తాసిల్దారు పరిష్కరించే భూ సమస్యలు కూడా తమ దృష్టికి తీసుకొస్తున్నారని, అలాంటి సమస్యలు రైతులు మండల తాసిల్దార్ దగ్గర మరియు ఆర్డీవో సమక్షంలో పరిష్కరించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఆర్డిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ: భూ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పదేపదే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని పోవడం సమంజసం కాదని ఆయన రైతులను కోరారు. తాము పరిష్కరించలేని భూ సమస్యలు ఏవైనా ఉంటే, మేమే జిల్లా కలెక్టర్కు నివేదిక పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తాసిల్దార్, ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి, ఇతర శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## రెండేళ్ళ కూటమి పాలన దిగ్విజయం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్ళు దిగ్విజయంగా పూర్తయిన సందర్భంగా తిరుపతి నగరం దామినేడులో శుక్రవారం రెండేళ్ళ నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరిట ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభ సూపర్‌సిక్స్ అయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సభకు ఆమెతో పాటు మదనపల్లె నుంచి రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్, విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.రామక్రిష్ణఆచారి, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యఓఉలు నాగూరువలి, మాజీ కౌన్సిలర్ సాకేలక్ష్మిదేవి, బావాజాన్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు హిట్ కావడంతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. మున్ముందు కూటమి పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని దేశ చిత్రపటంలో ఏపి అగ్రగామిగా నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కూటమిపారీటల నేతలు అధిక సంఖ్యలో తరలిరావడతో సభా ప్రాంగణం జనసంద్రంగా మారిందని వెల్లడించారు.

## చంద్రబాబు పాలనలో

# అప్పుల ఊబిలో ఆంధ్రప్రదేశ్

### రెండేళ్ల పాలనకంటే ప్రతీకారం వైపే ప్రభుత్వం దృష్టి

### ఎంపీ మేడా రఘునాథరెడ్డి



రాజంపేటలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి

**రాజంపేట, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రెండేళ్ల చంద్రబాబు పాలనలో అభివృద్ధి కంటే డైవర్షన్ పాలిటిక్స్, ప్రతీకారం తీర్చుకునేలా సాగుతుందని, ప్రజలకు ఒరిగింది శూన్యమని, దుష్ట పాలననుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మరలా జగన్ సర్కార్ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రాజంపేట చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమంలో భాగంగా రాజంపేట నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నుండి పాత బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొని కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైయస్సార్సీపి రాజ్యసభ ఎం.పీ మేడా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సంపద సృష్టిస్తాం, సంక్షేమం చేస్తాం, అభివృద్ధి సాగిస్తామని చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏమాత్రం నెరవేరలేదన్నారు. పాలనలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. సంపద ఆయన కుటుంబానికి, ఓవర్గానికి మాత్రమే లబ్ధి చేకూరుతిండి ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రం కోసం 3.32 వేల కోట్లు అప్పులు తెస్తే కేవలం రెండేళ్లలోనే చంద్రబాబు 3.56 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. రెండేళ్ల పాలల్లో రాయలసీమకు ఏమి ఒరిగిందని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక పాలనపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్మాణాత్మకంగా వ్యవ హరిస్తున్నారని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లా వైసిపి అధ్యక్షులు,రాజంపేట శాసనసభ్యుల అకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి కంటే రాజకీయ కక్షసాధింపులకే ..మిగతా 2వ పేజీలో

## కూటమి పాలన వెన్నుపోటుకు రెండేళ్లు

### బద్వేలులో వైసీపీ భారీ నిరసన ర్యాలీ




**బద్వేలు అర్బన్ జూన్ 12 : ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు బద్వేలు నియోజకవ్నర్గలో కూటమి పాలన వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమం శనివారం బద్వేలులో ఘనంగా జరిగింది. ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, బద్వేలు శాసనసభ్యులు (ఎమ్మెల్యే) డాక్టర్ సుధ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డిల సంయుక్త ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీని సిద్ధవటంలో ఎన్జీవో కాలనీ వద్ద నుండి 4, కూడళ్ల గుండా ఆర్డీవో కార్యాలయం వరకు సాగిన ఈ ర్యాలీలో వైసిపి కార్యకర్తలు, నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నేతలు ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారి మాటల్లో "భారతదేశంలోనే గాక ప్రపంచంలోనే అబద్ధాలు చెప్పే ముఖ్యమంత్రి ఎవరన్నా ..మిగతా 2వ పేజీలో

## బిఎల్ఓ పనితీరుకు పరీక్ష నిర్వహించిన ఆర్డిఓ నారాయణరెడ్డి



**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త:** గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బిఎల్వోలని ఎంపిక చేసి సర్ ప్రక్రియపై అనేక పర్యాయాలు పలు రకాల వ్యక్తులు బోధించడమే కాకుండా బిఎల్వోలుగా ఎంతవరకు సామర్థత కలిగి ఉన్నారు తెలుసుకోవడానికి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాలైన కలికిరి కలకడ గుర్రంకొండ కె.వి పల్లి పీలేరు సదము సోమల మండలాల బిఎల్వోలకు శుక్రవారం పీలేరు జూనియర్ కళాశాలలో ఆర్డీవో సమక్షంలో పీలేరు తాసిల్దార్ శివకుమార్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్వోల సామర్థ్యతను బట్టి వాళ్లకు ఉన్న స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమాలలో ఎంతవరకు బిఎల్వోలు అర్థం చేసుకున్నారో పరీక్ష ద్వారా తెలుసుకోవడానికి పరీక్షలు నిర్వహించారని పలుకులు తెలిపారు అదే విధంగా వివిధ రకాల అంశాలపై ఆర్డిఓ నారాయణరెడ్డి సమీక్ష సమావేశంలో తెలుసుకున్నారు.

## ఐరన్ మాయమైన విషయాన్ని

# వెలుగులోకి తెచ్చిందే ఎమ్మెల్యే వరద

### టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి




**ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 12 ప్రభాతవార్త** మొట్టమొదటగా గృహ నిర్మాణ శాఖకు చెందిన ఐరన్ మాయమైందనే విషయాన్ని గొరిగిలోపు తెచ్చిందే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అని టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం టివి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యవహారానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి సంబంధం ఉందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. హౌసింగ్ పథకం కోసం కేటాయించిన 271 టన్నుల ఇనుములో దాదాపు 268 టన్నులు కనిపించకుండా పోయాయని, ఈ అంశంపై ఇప్పటికే అధికారిక విచారణ ప్రారంభమైందన్నారు. అసలు ఇనుము కొనుగోలు చేశారా లేదా కొనకుండానే బిల్లులు చెల్లించారా అనే అంశాలు విచారణలో తేలనున్నాయని పేర్కొన్నారు. ఈ అక్రమాలు వెలుగులోకి రావడానికి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేసిన ప్రయత్నాలే కారణమని చెప్పారు. గోడౌన్‌ను తెరిచి తనిఖీ చేయాలని పలుమార్లు అధికారులను కోరినా స్పందించలేదని, చివరకు గోడౌన్ తెరిచినప్పుడు ఇనుము లేదనే విషయం ..మిగతా 2వ పేజీలో

## నేడు రాయచోటి నియోజకవర్గంలో పర్యటించనున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రాయచోటి నియోజకవర్గంలో పర్యటించి పలు ప్రజా,సామాజిక కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. మంత్రి పర్యటన వివరాలు ఉదయం 08:00 గం.లకు స్వగ్రామం బోడిరెడ్డిగారి పల్లెలో ప్రజా దర్బార్ కార్యక్రమం ఉదయం 10:30 గం.లకు గాలివీడు మండలం,గాలివీడు టౌన్ నందలి బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో "సేవాభావం స్వచ్ఛంధ సేవా సంస్థ" ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల కోసం నిర్వహిస్తున్న మెగా రక్తదానం శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. ఉదయం 11:30 గం.లకు గాలివీడు మండలం,ఎగువగొట్టి వీడు గ్రామం,నాగన్న గుట్టపాలెం నందు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ నాగన్న గుట్ట పాలెం ప్రభాకర్ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తారన్నారు. మధ్యాహ్నం 12:00 గం.ల నుండి 03:00 గం.ల వరకు రాయచోటి టౌన్, ఎస్ ఎన్ కాలనీ నందలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజలకు అందుబాటులో ఉండి వినతులు స్వీకరిస్తారు అనంతరం మంత్రి ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాలలో నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు, సంబంధిత అధికారులు,క్లస్టర్, యూనిట్,బూత్ ఇన్చార్జులు, గ్రామ,మండల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## సూపర్ సిక్స్ పేరుతో సూపర్ మోసం చేసిన

# కూటమి ప్రభుత్వం

- బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ మాటలు ఏమయ్యాయి?
- రెండేళ్లలోనే ప్రజా వ్యతిరేకత చవిచూస్తున్న కూటమి ప్రభుత్వం
- బాండ్లతో భరోసా ఇచ్చి.. హామీలకు తిలోదకాలు
- హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం
- ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ధ్వజం



ర్యాలీలో మాట్లాడుతున్న ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి

**పులివెందుల,జూన్ 12 , ప్రభాత వార్త :** సూపర్ సిక్స్ పేరుతో సూపర్ మోసం కుటుంబ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ మాటలు ఏమయ్యాయి? అని రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేకత చవిచూస్తోందని బాండ్లతో భరోసా ఇచ్చి.. హామీలకు బాబు తిలోదకాలు ఇచ్చారని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం పై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ధ్వజమెత్తారు. వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వెన్నుపోటుకు రెండేళ్ల కార్యక్రమాన్ని పులివెందులలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నందు ప్రజలను ఉద్దేశించి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలను నమ్మరని చెప్పిన ప్రజలకు బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంట్టీ అంటూ బాండ్లు పంపించి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. రెండు సంవత్సరాల పాలన పూర్తయినా హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 18 నుంచి 50 ఏళ్ల మహిళలకు ఏడాదికి రూ.18 వేలు ఇస్తామని చెప్పిన ఆడబిడ్డ నిధి ఊసే లేదన్నారు. అలాగే మహిళలకు పింఛన్లు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి వంటి హామీలు అమలు కాలేదని ఆరోపిం చారు.'బాబు వస్తే జాబు వస్తుందని చెప్పిన ప్రభుత్వం కనీసం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందే పరిస్థితి లేకుండా చేసింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు" అని అవినాష్ రెడ్డి అన్నారు. రైతుల విషయంలో కూడా కూటమి ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో చెల్లించలే దన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అందడం లేదని, ఎరువుల ధరలు పెరిగాయని విమర్శించారు. అమ్మ ఒడి పథకాన్ని కూడా ప్రభుత్వం నీరుగార్చిందని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ ఇస్తామని చెప్పి ఒక్కసారి మాత్రమే ఇచ్చి నిలిపివేశారని ఆరోపించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. వైసీపీ చేపట్టిన నిరసన ర్యాలీకి ప్రజల నుంచి వచ్చిన స్పందన ప్రభుత్వంపై వ్యతిరేకతకు నిదర్శనమని ..మిగతా 2వ పేజీలో

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

### ప్రజా వైద్యాధికారి సొదగిరి రమేష్..



**కడప కార్పొరేషన్ జూన్ 12 ప్రభాతవార్త:** ఈనెల 28, 29, 30 తేదీలలో పోల్సు పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కడప నగరపాలక సంస్థ ప్రజా వైద్య అధికారి డాక్టర్. సొధాగిరి రమేష్ తెలిపారు. 0నుంచి 5 సంవత్సరాలు ఉన్న తమ పిల్లలకు పల్స్ పోలియో రెండు చుక్కలు వేయించుకోవాలని నగరంలో ఉన్న తల్లిదండ్రులను కోరారు. శుక్రవారం కడప నగరపాలక సంస్థలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించేందుకు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ సంబంధిత అధికారంతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్స్ పోలియో ప్రోగ్రాం సాధారణంగా ప్రతి ఏడాది డిసెంబర్, జనవరి నిర్మిస్తామన్నారు. అలాగే కడప నగరంలో కూడా నిర్వహించినట్లు చెప్పారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో పోలియో సంబంధించి 16 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని మనదేశంలో జూన్ 28, 29, 30 తేదీలలో పోల్సు పోలియో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈనెల 28వ తేదీన కడప కార్పొరేషన్ పరిధిలో 212 బూతులలో పల్స్ పోలియో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 29, 30 తేదీల్లో ప్రతి గృహాలకు వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. పుట్టిన బిడ్డ 0 నుండి 5 సంవత్సరాల బిడ్డలకు రెండు చుక్కల పోలియో వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పుల్లయ్య, హెల్త్ సూపర్వైజర్లు మహబూబ్ బాషా, రూట్ సూపర్వైజర్ లు కాలేజీ, కృష్ణమూర్తి, ఆర్ వి. సుబ్బమ్మ, జ్యోతి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు పలువురు అభినందనలు



**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త:** దొడ్డిపల్లి గ్రామం కాకులా రంపల్లిలో ప్రతిరోజు తాగు నీరు కోసం వేసిన మంచినీటి బోరు నీరు కాలుష్యం కాకుండా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు పాడు చేయడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి సిబ్బంది రంధ్రానికి మూత ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని పరిశుద్ధంగా అందిస్తుండటంతో శభాష్ ఋషి అని పంచాయతీ కార్యదర్శిని పలువురు గ్రామస్తులు అభినందించారు. ఏదేమైనప్పటికీ పంచాయతీలలో నిధులు కొరత ఉండటం అధికారుల పాలనలో సాగుతూ ఉండటంతో కొంతమంది తమ సొంత డబ్బు లతో పంచాయతీలు పాడైన వస్తువులను రిపేర్ చేయడంలో ఋషి కూడా ప్రధా న పాత్ర పోషిస్తున్నారని ఇటువంటి కార్యదర్శి గ్రామానికి రావడం అభినం దనీయమని కాకులారం పల్లికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటరమణ రామ్మూర్తి, కేశవులు, బుజ్జి,ఎర్రయ్య తదితరులు అభినందించారు.

## వెన్నుపోటు చంద్రబాబుకు అలవాటే

### మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి



**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మాజీ సీఎం ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి రెండు సంవత్సరాల వెన్నుపోటు పాలన తిరుగుతుందని దీంతో వెన్నుపోటు దినంగా ప్రకటించి మాట్లాడుతూ గతం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వెన్నుపోటు పొడవడం మామూలేనని పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి అన్నారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు వెన్నుపోటు దినాన్ని పురస్కరించుకొని సభలు సమావేశాలు ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించడంతో శుక్రవారం పీలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలు అన్ని గ్రామాలు ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి చిన్న కార్యకర్తతో కలకడ మండలంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. నియోజకవర్గంలోని పీలేరు మండలం కలకడ, కలికిరి,గుర్రంకొండ కె.వి పల్లి,వాల్మీకిపురం మండలాల పార్టీ అధ్యక్షులతో పాటు జగన్మోహన్ రెడ్డి,పీలేరు రమేష్ రెడ్డి, వాయల్పాడుతో పాటు రాష్ట్ర నాయకులు వడ్డే హరి, యువజన నాయకులు బాబాజీ, కలీం,హనీఫ్‌తో పాటు పీలేరు మండలం నుండి స్టూడెంట్ యూనియన్ నాయకులు చక్రీధర్, ఆనంద్ మహిత, ద్వారకనాథరెడ్డి, కాలనీ చిన్న, జయచంద్ర, చిన్న ఎల్లప్ప, షాకీర్ తో పాటు పలువురు యువజన నాయకులు మహిళా మణులు పలువురు పాల్గొన్నారు.

## ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం

### బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం నవ సమాజానికి బాటలు వేద్దాం



**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త:** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అన్నమయ్య జిల్లా పీలేరులో ప్రత్యేక తనిఖీలు పీలేరు పురవీధులలో స్థానిక షాపులలో విస్తృత సోదాలు, జూన్ 12, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా, జిల్లా వ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక తనిఖీలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 12న పీలేరులో పలు దుకాణాలు వెల్డింగ్ షాపులు మరియు చికెన్ సెంటర్లు పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ లేబర్ ఆఫీసర్ జగదీష్, సిబ్బందితోపాటు, గ్రేట్ విజన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి.వి.సుబ్రహ్మణ్యం బాబు విద్య, వైద్య, పోలీసు, శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యాచరణను నిర్వహించారు. మండల విద్యాశాఖ వారు,వైద్య శాఖ సిబ్బంది, కృష్ణవేణి గారు, పోలీసు సిబ్బంది శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ అక్కయ్య, అంగన్వాడి,ఆశా వర్కర్లతో పాటు సిబ్బంది మరియు వర్తక వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిద్రపోతున్న పీలేరు మండల విద్యాశాఖ అధికారులు

### దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ భాను ప్రకాష్



**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త:** పీలేరు పట్టణంలో విచ్చలవిడిగా తప్పుడు పేర్లతో విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేసి అడ్మిషన్ చేస్తున్న ప్రైవేట్ పాఠశాల యజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు బద్దే భాను ప్రకాష్ డిమాండ్ చేశారు. పట్టణంలో కొన్ని ప్రైవేటు పాఠశాలకి ఎలాంటి గుర్తింపు లేకపోయినా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న మండల విద్యాశాఖ అధికారులు పీలేరు ప్రవేట్ పాఠశాల యాజమాన్యం వ్యాపారమే దీటుగా పాఠశాలలోనే బుక్స్ యూనిఫామ్ బ్యాగులు పేర్లతో వేల రూపాయలు దోచేస్తున్న పట్టించుకోని అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల రన్ చేస్తూ అడ్మిషన్ చేసుకుని విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఆ ప్రైవేట్ పాఠశాల యజమానులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. మండల విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ప్రత్యక్షంగా (డి.బి.ఎస్.ఎఫ్) దళిత బహుజన విద్యార్థి ఫెడరేషన్ కలెక్టర్ దృష్టికి తీసుకెళుతుంది తెలియజేశారు.

## గిరిజన బాలుర గురుకులంలో అడ్మిషన్లుకు దరఖాస్తు చేసుకోండి

### ప్రిన్సిపల్ వెంకటరమణ నాయక్



**తంబళ్లపల్లె,జూన్ 12, ప్రభాతవార్త :** తంబళ్లపల్లెలోని గిరిజన బాలుర గురుకులంలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వెంకటరమణ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గురుకులంలో ఉపాధ్యాయుల భర్తీతో పాటు విద్యా ప్రమాణాలు,తరగతి గదులు, భోజన వసతి సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. 2026,2027 విద్యా సంవత్సరానికిగాను 3వ తరగతిలో 40 ఖాళీలు కు ఓసి1, బీసీ2, ఎస్సీ 5, ఎస్టి 32 ఖాళీలు, 4వ, ఐదవ, ఆరవ తరగతులలో 40 ఖాళీలకు మొత్తం ఎస్టి,7వతరగతిలో 35, 8వ తరగతిలో 32 ఖాళీలు,9వ తరగతిలో 33 ఖాళీలు, పదవ తరగతిలో 29 ఖాళీలు మొత్తం ఎస్టి విద్యార్థులకు రిజర్వేషన్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ రిజర్వేషన్ ప్రక్రియలో గురుకులంలో చేరడానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ వెంకటరమణ నాయక్ ఫోన్ నెంబర్(9440859247)ను సంప్రదించాలన్నారు.

## తంబళ్లపల్లెలో యోగాంధ్ర విజయవంతం చేయండి

### ఎంపీడీవో ఎం.వి. ప్రసాద్



**తంబళ్లపల్లె జూన్ 12 ప్రభాతవార్త ః** తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎంవి ప్రసాద్ కోరారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయులు,సచివాలయ ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పలు శాఖల అధికారులు గంటపాటు యోగ నిర్వహించారు. ఎంఈఓ త్యాగరాజు మాట్లాడుతూ యోగ నిర్వహించడం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని ప్రతి ఒక్కరు తమ జీవన శైలిలో యోగాకు కొంత సమయం కేటాయించాలన్నారు. సచివాలయాల పరిధిలో యోగ నిర్వహించి ఈ నెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మారుతీ కుమార్, ఏవో థామస్ రాజా, అధికా రులు గోపీనాథ్,విజయ్, యోగా ట్రైనర్లు, కార్యదర్శిలు పాల్గొన్నారు.

# కూటమి రెండేళ్ళ పాలన సూపర్ ప్లాప్

### మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌లు

**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వ రెండేళ్ళ పాలన సూపర్‌ప్లాప్ అయిందని మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్‌లు తెలిపారు. శుక్రవారం మదనపల్లెలో వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్ళు అంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. మిషన్ కాంపౌండ్ నుంచి చిత్తూరు బస్టాండు సర్కిల్ వరకు బారీ ర్యాలీ కూటమి రెండేళ్ళపాలన కేవలం అమరావతి, పోలవరం వరకు మాత్రమే పరిమితం అయిందని, సూపర్‌సిక్స్ హామీలు సూపర్‌ప్లాప్, రెండేళ్ళ కూటమి పాలన ప్రొగ్రెస్ రిపోర్టు అట్టర్‌ప్లాప్ అంటూ నాయకులు విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనాథ్‌రెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ మనూజా, మాజీ కౌన్సిలర్లు హాజరైనారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు బస్టాండు సర్కిల్ వదద నిస్సార్‌అహ్మద్ మీడియాతో మాట్లాడారు. కూటమి రెండేళ్ళ పాలనపై వైఎస్ఆర్‌సిపి అధిష్టానం పిలుపు మేరకు చంద్రబాబునాయుడు వెన్నుపోటు పాలనకు రెండేళ్ళు జూన్ 4నుంచి 12వరకు చేపట్టే నిరసన కార్యక్రమాలు నియోజకవర్గంలో సక్సెస్ అయ్యాయని వివరించారు. రాష్ట్రంలో కూటమి అధికారం చేపట్టిన రెండేళ్ళలో భూ కబ్జాలు, అత్యాచారాలు పెట్రేగిపోయాయని ఆరోపించారు. సూపర్‌సిక్స్ హామీలలో ఇచ్చిన ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ బృతి అమలు చేయలేదని రెండేళ్ళుగా ఇచ్చిన హామీ అమలు చేయక మోసం చేశారని విమర్శలు గుప్తించారు. బిఆర్‌నాయుడు లాంటి వ్యక్తులు టిడిపి ఛైర్మెన్‌గా ఉండడం దురదృష్టకరం అన్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా కల్తీ మద్యం, బెల్టుషాపులు రాజ్యమేలుతున్నాయన్నారు. పేద విద్యార్థులకు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రయోజనం చేకూరుతుందన్న లక్ష్యంతో జగన్‌మోహన్‌రెడ్డి 17మెడికల్ కళాశాలలు తీసుకువచ్చారని, వాటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అవినీతి, అక్రమాలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. మెగా డిఎస్‌సి దగా డిఎస్‌సి అయిందని ఏద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ళలో ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇచ్చింది లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు 50ఏళ్ళకే ఇస్తామని చెప్పిన ఫించను ఏమైందని ప్రశ్నించారు. ఆరులక్షల మందికి పైగా పెన్షన్ ఎందుకు తొలగించారని ప్రశ్నిస్తే కారణాలు వెతుక్కుంటున్నారన్నారు. మంత్రిగా నారాలోకేష్ పెయిల్ అయ్యారని, డిఎస్‌సి అవినీతి మయం అయిందని ఇంక పెద్ద పదవి ఇస్తే ఇంకేం చేస్తారో అని అనుమానాలు వ్యక్తం చేశారు. కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగులోకి తెచ్చిందే ఎమ్మెల్యే వరద

మొదటి పేజీ తరువాయి

బయటపడిందన్నారు. మున్సిపల్ పాఠశాల గోడను పగులగొట్టి ఇనుము దొంగిలించారనే ఆరోపణలను ప్రస్తావిస్తూ, తాను చేపట్టిన నిర్మాణ పనులు మార్చి 2024 నాటికే పూర్తయ్యాయని, ఎన్నికల సమయంలో నిర్మాణం చేపట్టారన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. జగనన్న కాలనీల భూముల కొనుగోలు వ్యవహారంలోనే అసలు భారీ కుంభకోణం జరిగిందని కొండారెడ్డి ఆరోపించారు. సుమారు 480 ఎకరాల భూములను తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వా నికి అధిక ధరలకు విక్రయించారని, రూ.162 కోట్ల లావాదేవీల్లో దాదాపు రూ.80 కోట్ల మేర అక్రమాలు జరిగాయని విమర్శించారు. వేలాది ఇళ్ల నిర్మాణం పేరుతో ఇనుము, సిమెంట్, ఇసుక, తలుపులు, కిటికీలు, విద్యుత్ సామగ్రి వంటి వస్తువులు సరఫరా అయ్యాయని, అవన్నీ ఏమయ్యాయో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హౌసింగ్ పథకంలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిగితే పూర్తి నిజాలు వెలుగులోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి తలారి పుల్లయ్య, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, సీనియర్ నాయకులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, రసూల్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల ఊబిలో ఆంధ్రప్రదేశ్

మొదటి పేజీ తరువాయి

ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగుతోందన్నారు. ఉద్యోగాలు, ఉపాధి, రైతు సంక్షేమం, మహిళల భద్రత, ధరల నియంత్రణ వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను గాలికొదిలేసి ప్రతిపక్షాలను అణగదొక్కడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో రాజంపేట ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పిన నాయకులు కనీసం ఏమి అభివృద్ధి పనులు కూడా చేయలేకపోయారని పేర్కొన్నారు. రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేసి, ప్రజలపై భారాలు మోపుతున్న కూటమి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి ఎండగడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడా విజయ భాస్కర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత చొప్ప ఎల్లారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సనిశెట్టి నవీన్ కుమార్, భాస్కర్ రాజు ,సుబ్బరాజు,నడివీధి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి ప్రభుత్వ వసతి గృహాల్లో ఆల్ఫా సల్పర్ మెత్రిన్ స్ప్రేయింగ్



**కలికిరి, జూన్ 12, ప్రభాతవార్త:** జిల్లా మలేరియా అధికారి ఆర్.రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు కలికిరి సబ్ యూనిట్ పరిధిలోని కలికిరి మండలంలోని మేడికుర్తి బాలుర హాస్టల్, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ బాయ్స్ హాస్టల్, ఎంజేపీఏపీబీసీ గురుకుల బాలికల హాస్టల్, హార్టికల్చర్ బాయ్స్ హాస్టల్, జేఎన్‌టీయూఏ బాలుర మరియు బాలికల, మహిళా డిగ్రీ కాలేజీ గర్ల్స్ హాస్టల్ తరగతి గదుల్లో సల్పర్ మెత్రిన్ స్ప్రేయింగ్ నిర్వహించడం జరిగింది. మేడికుర్తి వైద్యాధికారి కావ్యగంధ, జేఎన్‌టీయూఏ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ వెంకటేశ్వర రావు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.ముజీబ్ బాషా, సూపర్ వైజర్ సుధాకర్, స్ప్రేయింగ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్ప్రేయింగ్ కాంట్రాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్ జగన్, ఏఎన్ఎం రమాదేవి, ధన, ఆశ పాల్గొన్నారు.

## చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు నిరసనకు రాయచోటిలో భారీ స్పందన



**రాయచోటి జూన్ 12ప్రభాతవార్త** వేలాదిగా తరలివచ్చిన యువతతో జనసంద్రంగా మారిన రాయచోటి పట్టణం రైతులు, నిరుద్యోగ యువత, డీఎస్సీ బాధితులు, మహిళలు, విద్యార్థుల భాగస్వామ్యంతో ప్రభుత్వ వైఖరిపై నిరసన జ్వా లకార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ఆర్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## అడవి జంతువుల పట్ల అప్రమత్తంగా వుండాలి



**చౌడేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త** అడవి జంతువుల పట్ల అప్రతమత్తంగా వుండాలని ఫారెస్టు అధికార ప్రభాకర్ అన్నారు. శుక్రవారం అంకాలమ్మ కొండ, మదుమలై అటవీ ప్రాంత సమీపంలోని గ్రామాల ప్రజలు, రైతులకు అడవి జంతువుల పట్ల అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో అంకాలమ్మకొండ సమీపాన చిరుత సంచారముందని రైతులు తెలిపారన్నారు. గతంలో సంచారం వున్నదే కానీ ప్రస్తుతం ఈ ప్రాంతంలో చిరుత జాడలేదన్నారు. అయినప్పటికీ రైతులు, ప్రజలు అప్రమత్తంగా వుండి తమతోపాటు పశు సంపదను కాపాడుకోవాలన్నారు. ఎక్కడైనా జంతువులు కనిపిస్తే వెంటనే తమకు తెలియజేయాలన్నారు. రైతులు, ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు

మొదటి పేజీ తరువాయి

ఉన్నారంటే అది చంద్ర బాబే. ఎన్నికల ముందు ప్రజలకు అమలు చేయలేని హామీలు ఇచ్చి, నమ్మించి ఘోరంగా మోసగించారు. అధికారం చేపట్టి రెండేళ్ల గడుస్తున్నా ఏ ఒక్క హామీనైనా సక్రమంగా అమలు చేశారా?" అని ప్రశ్నించారు, మహిళలకు మోసం: ఆడబిడ్డ నిధి పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే బడ్జెట్ చాలదని కూటమి మంత్రులే స్వయంగా చెబుతున్నారని మండిపడ్డారు. ప్రతి మహిళకు ఈ రెండేళ్ల కాలంలో ప్రభుత్వం రూ. 36,000 బాకీ పడిందని, హామీలు నెరవేర్చకుండా రెండేళ్లు పూర్తయిందని సంబరాలు చేసుకోవడం సిగ్గు చేటని ధ్వజమెత్తారు. నిరుద్యోగులు, రైతుల వంచన: నిరుద్యోగ భృతి ఇస్తామని యువతను మోసం చేశా రని, మహిళలు, నిరుద్యోగులు, రైతులు ఇలా ప్రతి ఒక్కరినీ ఈ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు.

**కక్షసాధింపు రాజకీయాలు:** ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే ప్రజాస్వామ్య బద్ధంగా సమాధానం చెప్పాల్సింది పోయి, వైసిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గం బూత్ కన్వీనర్ల ఇంచార్జ్ రమణారెడ్డి బంగారు సీనయ్య సుందర రామిరెడ్డి గుర్రంపాటి రమణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాలస్వామి, సాయికృష్ణ గానుగపెంట రమేష్ బాబు, జడ్పిటిసి పోలిరెడ్డి, పెద్ద పోలిరెడ్డి, తుమ్మిశెట్టి శ్రీనివాసులు, అనిల్ కుమార్ రాజు, ఉమా, బిజ్జం రమణయ్య సుబ్బరాజా, చెన్న కృష్ణారెడ్డి ఈగ యద్దారెడ్డి,పుత్త శ్రీరాములు బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ ఛైర్మన్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచులు, వివిధ విభాగాల నాయకులు భారీ సంఖ్యలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే, రాబోయే రోజుల్లో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

అన్నారు. వేంపల్లిలో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని, చక్రాయపేట మండలానికి నీటి సమస్య పరిష్కారం కోసం జగన్మోహన్ రెడ్డి కాలేటి వాగును ఏర్పాటు చేసి 80 శాతం పనులు చేస్తే మిగిలిన పనులు కూడా పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి వందల కోట్లు ఖర్చు చేసి మెడికల్ కళాశాల నిర్మాణాలను పూర్తి చేస్తే వచ్చిన 50 సీట్లను కూడా వద్దు అని వెనక్కి పంపిన ఘనత చంద్రబాబు నాయుడుది అని జగనన్న కాలనీతో 7వేల ఇండ్లు మంజూరు చేసి దాదాపు 5000 ఇండ్లను స్లాబు వరకు పూర్తి చేస్తే నిర్మాణ పనులు చేపడుతున్న రాంకీ సంస్థను పనులు చేయొద్దని వెనక్కి పంపారని ఇలా ప్రతి అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పులివెందుల ప్రాంతంలో కూటమి నాయకులపై కూడా అవినాష్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఇసుక, మైనింగ్ తదితర అంశాల్లో అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాబలం లేక అధికార యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఎల్లకాలం ఒకే ప్రభుత్వం ఉండదు. వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం.



ప్రజలకు అన్యాయం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం" అని అవినాష్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సతీష్ కుమార్ రెడ్డి, వైకాపా నాయకులు దుష్యంత రెడ్డి, మున్సిపల్ ఇన్చార్జ్ మనోహర్ రెడ్డి నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీకి తరలివచ్చిన ప్రజలకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

## శుభ్రతలోపిస్తే అంటువ్యాధులొస్తాయి

### డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య



**పీలేరు జూన్ 12 ప్రభాతవార్త;** ఇల్లు మరియు ఇంటి పరిసరాలలో శుభ్రత లోపిస్తే ఈగలు,దోమలు సంబంధిత అంటువ్యాధులు చుట్టిముట్టే ప్రమాదముందని తలుపుల డిప్యూటీ హెచ్ఇఓ కొండయ్య అన్నారు. కావాలిపల్లి పంచాయతీ యం.సి పాలెం గ్రామ ప్రజలకు వైద్యాధికారుల ఆదేశాల మేరకు "శుభ్రత మనకు భద్రత" అంశముపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతికూల వాతావరణ మార్పుల దృశ్య వచ్చే కిటక జనిత మరియు ఇతరా సీజనల్ వ్యాధులు నియంత్రణకు సంపూర్ణ అవగాహన అవ సరమని, గృహ పరిసరాల్లో చెత్తా, మురికినీరు నిలిచిపోవడం వల్ల, ఈగలు,దోమలు వృద్ధి చెంది ,డెంగ్యూ,మలేరియా, డయేరియా,టైఫాయిడ్, కామెర్లు, వస్తాయని, ఆరోగ్య సమస్యల నిర్మూలనలో భాగంగా ఇంటా బయట సేకరించిన చెత్తను వ్యర్థాలను పరిసరాల్లో నిల్వ మురికి నీటిని శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించాలని, వ్యక్తిగత శుభ్రతతోపాటు చేతులు శుభ్రత విధిగా పాటించాలని, సురక్షిత నీటిని, తాజా ఆహారం భుజించాలని, వ్యక్తిగత మరుగుదొడ్లనే వాడాలని,దోమల నిర్మూలన కోసం నియంత్రణ చర్యలు చేపట్టాలని కొండయ్య గ్రామీణ ప్రాంత ప్రజలకు సూచించారు,కార్యక్రమంలో ఏ.ఏన్.యం వసుందర, సిహెచ్ఓ నాగముత్యం, అంగ న్వాడీ, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆహ్వానం వారిచే మొక్కలు నాటే కార్యక్రమం



**సంబేపల్లి జూన్ 12 ప్రభాతవార్త** ఆరవ తరగతి నూతన ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎంపీడీవో రేవతి ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని శుక్రవారం సంబేపల్లి ఆదర్శ పాఠశాల నందు 6 వ తరగతి నూతన విద్యార్థుల ఘనంగా ఆహ్వానం పలికారు. విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రేవతి ఎంఈఓ శ్రీనివాసులు అటవీశాఖ అధికారులు రఘుపతిరాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా కాలుష్యం కలుషితం కాకుండా ఉంటుందని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులను చైతన్యవంతం చేసి మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## తంబళ్లపల్లెలో జనగణన సర్వే పూర్తి



**తంబళ్లపల్లె జూన్ 12 ప్రభాతవార్త ః** తంబళ్లపల్లి మండలంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా జరిగిన జనగణన సర్వే కార్యక్రమం అధికారుల సహకారంతో పూర్తి చేయడం సంతృప్తికరంగా ఉందని తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలో 2013 ఓటర్ల లిస్టు లో 39,914 మంది ఓటర్లు ఉండగా నేడు 36,227 ఓటర్లు నమోదైనట్లు ఇందులో వలసలు వెళ్లినవారు, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన వారు సుమారు 3000 పైగా ఉన్నట్లు చెప్పారు. అదేవిధంగా నేడు మదనపల్లిలో జరిగే ఎస్ ఐ ఆర్ కొరకు వారికి పాలు రకాల సలహాలు, సూచనలు చేశారు. మండలంలో భూ గిరి సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోందని స్థానికంగా వచ్చే సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేస్తూ పక్క ప్రణాళికతో రైతులకు పక్కాగా పాస్ పుస్తకాలు పంపిణీ సహకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## యమునా పుష్కరయాత్రలో సీనియర్ సిటిజన్లు



**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :** అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె నుంచి ఏపి సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్యజిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.మునిగోపాలక్రిష్ణ, రిటైర్డు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ప్రివిలేజ్ కమిటీ లైప్ మెంబర్ ధనలక్ష్మిలు ఉత్తరప్రదేశ్‌లోని మధురలో ఈనెల 2నుంచి 13వరకు నిర్వహిస్తున్న యమునా పుష్కరాలకు హాజరై అన్నప్రసాద వితరణ సేవలో పాల్గొన్నారు. మదురలో కృష్ణుడు బాల్యంలో మట్టితిన్నటు వంటి ప్రాంతాన్ని దర్శించి మట్టిని ఏపికికు తీసుకువచ్చారు. మదురలో ద్వారకాదీస్ రమణ ఆశ్రమం, గోకుల్ మందిర్, చారదాలను ప్రదేశాలను దర్శించారు. మదుర దగ్గరలోని బృందావనంలో అనంత శ్రీధామ్‌లో మాతాజీ భవంతిలో విడిది చేశామని తెలిపారు. అనంతరం హనుమాన్‌గుడి, ఆగ్రాలోని తాజహమాహల్, ఫోర్ట్, పతేపూర్ సిక్రి దర్శించారు. న్యూఢిల్లీలో ఇండియాగేట్ లోటస్‌టెంపుల్ గాంధీస్మతి భవన్, ఇందిరాగాంధీ భవన్, ఏపి భవన్ కుతుబ్‌మినార్ తప్పుపట్టని ఇనుప స్థంభం, జంత్‌మంతర్, రెడ్‌పోర్ట్ పార్లమెంటు భవన్ సందర్శించడం జరిగిందన్నారు. ఈ విహారయాత్రకు సహకరించిన ఏపి సీనియర్ సిటిజెన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ద్వారకా తిరుమల బ్రాహ్మణ నిత్యాదాన సమాజం ఛైర్మెన్ వెంపరాల నారాయణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.

## సాంప్రదాయ బద్ధంగా మండల పూజ



**విజయవాణినగర్(చౌడేపల్లి), జూన్ 12 ప్రభాతవార్త** నవగ్రహదోష హరుదు, సకల కార్యసిద్ధి ప్రదాత అయిన విజయ వినాయకస్వామి మండల పూజా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని విజయవాణి నగర్‌లో నాయుని కుటుంబ సభ్యులచే విజయ వినాయకస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్టను నిర్వహించారు. మండలం పూర్తయిన సందర్భంగా పూజాధి కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే దాతల ఆధ్వర్యంలో పలు రకాల పూజలను గావించారు. వేద పండితులచే స్వామివారికి విశేషాభిషేకం, అలంకరణ జరిగింది. నాయుని చంద్రశేఖర్‌మూర్తి, నాయుని సుధాకర్‌మూర్తి, నాయుని జయమ్మ, నాయుని పద్మకుమారి, నాయుని మహేష్, నాయుని గురన్న విజయవాణి నాయుని కుటుంబ సభ్యులు, విజయవాణి సంస్థల సిబ్బంది, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## బడిబాట పడుదాం చదువుల పండుగ చేసుకొందాం



**చౌడేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త** బడిబాట పడుదాం చదువుల పండుగ చేసుకొందామని పలువురు వక్తలన్నారు. శుక్రవారం మన బడి మన పండుగలో భాగంగా పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరులో నూతనంగా పాఠశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులను పూర్వపు విద్యార్థులు పూల మాలలతో సాదరంగా ఆహ్వానించారు. ఇందులో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను మాజీ సర్పంచు పూల చంద్రమౌళి అందించారు. ఎంఇఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మ, ప్రధానోపాధ్యాయుడు బల్లాపురం మురళి, ఉపాధ్యాయులు బాబు రమేష్, రమణ, భాగ్యలక్ష్మి, ఉషశ్రీ, తేజస్వి, శివకుమార్, షాహీన్, రమణమ్మ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


**CHANGE OF SUR NAME**

I KONA LAKSHMI DEVI (OLD NAME) D.O:4/29C, USMAN NAGAR, RAJAMPETA , YSR KADAPA DIST, 516115, A.P. I HAVE CHANGED MY SURNAME AS KONDA LAKSHMI DEVI (NEW NAME), HEREAFTER MY NAME KNOWN AS KONDA LAKSHMI DEVI

**CHANGE OF SUR NAME**

I KONA SREENIVASULA REDDY (OLD NAME), D.O:4/29C, USMAN NAGAR, RAJAMPETA, YSR KADAPA DIST, 516115, A.P. I HAVE CHANGED MY SURNAME AS KONDA SRINIVASULU REDDY (NEW NAME ), HEREAFTER MY NAME KNOWN AS KONDA SRINIVASULU REDDY

# కస్తూర్బా బాలికల పాఠశాలలో పొలం సంరక్షణ పై అవగాహన

**మైదుకూరు, జూన్ 12, ప్రభాతవార్త:**
కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో కస్తూర్బా బాలికల పాఠశాలలో పొలం సంరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొలం సంరక్షణలో భాగంగా డాక్టర్ ఎం బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి వారు మృతిక ఆవశ్యకత, మట్టి నమూనా సేకరణ విధానం, సమతులియా ఎరువుల వాడకం, అధిక సేంద్రీయ ఎరువుల వినియోగం, పచ్చి రొట్టె ఎరువుల ప్రాధాన్యత, ప్రతికూల వాతావరణ పరిస్థితులకు అనువైన పంట పొలాలు తెలియజేశారు. విద్యార్థుల ఉద్దేశించి సమిష్టి పోషక ఆహారం దాని ఆవశ్యకత మరియు పెరటి తోటల పెంపకం వారే స్వయంగా చేపట్టి వాటి ఫలాలను పొందాలని చెప్పారు. ప్రవీణ్ కుమార్ జిల్లా పకృతి వ్యవసాయ అధికారి వారు పకృతి వ్యవసాయ అవశ్యకత, సూత్రాలు, అవలంబించవలసిన పద్ధతులు, ఘన, వన జీవామృతాల తయారీ విధానాలు, కషాయాల తయారీ వాటి ఉపయోగాలు, పంట తెగుళ్ళు, వ్యాధుల విధానాలలో ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు. వివిధ సేంద్రియ ఎరువులైన వేపచక్క, కానుగు చెక్క భూములలో వేసుకుని దుక్కి దున్నుకోవాలని తెలియజేశారు. విజయనిర్మల ప్రిన్సిపల్ వారు పెరటి తోటల పెంపకం కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో పకృతి వ్యవసాయ పద్ధతులలో సాగు చేశారు. ఆ పంటలను వారి దిన ఆహార ప్రణాళిక పొందుపరిచామని మరియు పిల్లల ఆరోగ్యం బాగుండాలని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ విద్యా రాణి శాస్త్రవేత్త (విస్తరణ విభాగం), టి విజయనిర్మల శాస్త్రవేత్త శాస్త్రవేత్త (పశు పోషణ విభాగం), వారు పచ్చి రొట్టె ఎరువులు ఉపయోగాలు, మేలైన పశుగ్రాష రకాలు ప్రతికూల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు పండించి అధిక దిగుబడి సాధించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# వెన్నుపోటుకు రెండేళ్లు" అంటూ పులివెందులలో వైసీపీ భారీ ర్యాలీ

**పులివెందుల, జూన్ 12 , ప్రభాతవార్త :**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం పులివెందుల పట్టణంలో శుక్రవారం భారీ స్థాయిలో జరిగింది. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఉన్న పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి మినీ సెక్రటేరియ ట్‌లోని ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వైసీపీ జెండాలతో పులివెందుల పురవీధులు కళకళలాడాయి. డప్పు వాయిద్యాలు, నినాదాల మధ్య యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. "జై జగన్.. జై అవినాష్" నినాదాలతో పులివెందుల పట్టణం మార్మోగింది. ర్యాలీలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు ఎంపీ అవినాష్ రెడ్డి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న వైసీపీ నేతలు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో చిన్నయ్యకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వినతిపత్రాన్ని ఉన్నతాధి కారులకు పంపిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. సచివాలయం ప్రాంగణంలో జరిగిన సమావేశంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, వైఎస్ మనోహర్ రెడ్డి, చవ్వా దుష్యంత్ రెడ్డి, సింగారెడ్డి సతీష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ర్యాలీకి అనుబంధంగా నిర్వహించిన బైక్ ర్యాలీ కూడా విజయవంతమైంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా ఇంచార్జ్ సీఐ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.


జన సందోహంతో నిండి పోయిన పుర వీధులు


అడిఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ, నేతలు

# చలో తిరుపతి తరలిన టిడిపి శ్రేణులు



**సిద్దవటం జూన్ 12 ప్రభాతవార్త**
చలో తిరుపతి కార్యక్రమానికి సిద్దవటం మండలం నుంచి భారీగా తరలిన టీడీపీ శ్రేణులు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి లోకేష్ మార్గదర్శకత్వంలో, రాజంపేట ఇంచార్జ్ జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చలో తిరుపతి కార్యక్రమానికి బయలుదేరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల అధ్యక్షు లు రాజశేఖర్ యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు పార్లమెంటు ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి, సీనియర్ తెలుగుదేశం నాయకులు చెంచయ్య నాయుడు, నగేష్ నాయుడు, సిద్ధవటం మాజీ సర్పంచ్ భవనాసి ఓబులయ్య సీనియర్ బీసీ నాయకుడు పుత్త బాబు రైతు విభాగం కార్యదర్శి మల్లు వెంకటసుబ్బారెడ్డి అసెంబ్లీ తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగభూషణం నాయుడు పార్ల శ్రీనివాసులు ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు వెంకట సుబ్బయ్య, శంకర్ శ్రీను పవన్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మత్స్యకారుడు గుండెపోటుతో మృతి

**బ్రహ్మంగారిమఠం జూన్ 12 ప్రభాతవార్త**
మండల కేంద్ర పరిధి లో వున్న బ్రహ్మంసాగర్(తెలుగు గంగ రిజర్వాయర్) కు బతుకు దెరువు కోసం చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మత్స్యకారుడు మృతివాత పడ్డాడు, వివరాల్లోకెళితే బ్రహ్మం గారి మఠం మండల కేంద్రంలోని పాతూరు వీధికి చెందిన కందుకూరి పెద్ద చెన్నకేశవ(50) శుక్రవారం బ్రహ్మంసాగర్ లోకి చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వారి బంధువులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, వైద్యాధికారి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు ఆయన తెలియజేశారు. మృతుడికి భార్య ముగ్గురు ఆడపిల్లలు, వున్నారు. భార్య కూడా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది, కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎఫ్ డీ ఓ లు బాలరాజు, కిరణ్ కుమార్ అధికారులు ఆసుపత్రి కు వచ్చి పెద్ద కేశవులు మృతదేహాన్ని చూసి ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్ లు మృతుని కుటుంబానికి వచ్చే విధంగా చేస్తామని అని అన్నారు.



# నేడు వేంపల్లెలో 3 గంటలు
# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వేంపల్లె జూన్ 12 ప్రభాతవార్త**
స్థానిక పట్టణం లోని 132 కేవీ సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనుల కారణంగా రేపు 13.06.2026 శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వేంపల్లెలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ వేంపల్లె ఇన్‌చార్జి ఏఈ మైకేల్ జాక్సన్ ఒక ప్రకటనలో తెలిపారు. వేంపల్లె టౌన్‌లో 1వ వార్డు నుంచి 13వ వార్డు వరకు, చింతరాంపల్లె, రాజీవ్ నగర్ కాలనీ, తోటల ప్రాంతాల్లో ఈ మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. మెయింటెనెన్స్ పనుల దృష్ట్యా ప్రజలు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

# ఎలక్ట్రికల్ అసోసియేషన్ తరపున ఆర్థిక సాయం

**వేంపల్లె జూన్ 12 ప్రభాతవార్త**
కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తోటి ఎలక్ట్రిషన్‌కీ తమ అసోసియేషన్ తరపున ఆర్థిక సాయం అందించినట్లు అధ్యక్షుడు వై. మునికుమార్ వెల్లడించారు. శుక్రవారం అసోసియేషన్ సభ్యుల సమక్షంలో బాధితుడు ఖాదర్ వలి కీ రూ. 6.200 నగదును అందజేశారు. ఏ సమస్య వచ్చినా తమ అసోసియేషన్ తరుపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ హకీం, తదితరులు పాల్గొన్నారు.



# కేబుల్ వైర్లు చోరీ : రూ. 70వేలు నష్టం

**చౌడేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త**
మండలంలోని చారాల పంచాయతీకి చెందిన ఇద్దరి రైతుల బోర్ల కేబుల్ వైర్లు దొంగలించుకొని వెళ్ళారు. రైతుల కథనం మేరకు...చారాల రవి, నరేష్ లకు గ్రామానికి సమీపంలో వ్యవసాయ పొలాలున్నారు. వారిద్దరూ బోర్ల ద్వారా వ్యవసాయం చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బోర్లకున్న మోటారు కేబుల్ వైర్లు చోరీ చేశారని రైతులు వాపోయారు. వాటి విలువ దాదాపు రూ. 70వేలు చేస్తుందన్నారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.

# ఓటర్ల జాబితాలో పొరపాట్లు సరిదిద్దాలి : పార్వతి

**చౌడేపల్లి, జూన్ 12 ప్రభాతవార్త**
ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సరిదిద్దాలని తహశీల్దార్ భూపతి పార్వతి అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో బూత్ లెవల్ ఆఫీసర్లకు ఎస్ఐఆర్ కిట్లనందించారు. భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా చర్యలు చేపట్టిందన్నారు. నకిలీ ఓట్లను తొలగించి, అర్హులైన వారిని చేర్పించుకోవాలన్నారు. అనంతరం మండలంలోని 40మంది బిఎల్వోలకు కిట్లనందించారు.

# ముస్సిపల్ కమిషనర్‌నీ కలిసిన సూర్యనారాయణరెడ్డి

**బద్వేలు అర్బన్, జూన్ 12, ప్రభాతవార్త**
మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. కృష్ణను ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో బద్వేల్ పట్టణ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ఇరువురు చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల అమలుపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, నూతన బాధ్యతలు చేపట్టిన ఎం. కృష్ణ ప్రజా సేవలో సమర్థవంతంగా పనిచేసి బద్వేల్ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే కమిషనర్ కృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, పట్టణాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.



# ట్రాఫిక్ పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం.. వేసవి కిట్ల పంపిణీ

**పులివెందుల, జూన్ 12 ప్రభాతవార్త:**
మండుతున్న ఎండల్లో ప్రజల రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పులివెందుల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేసవి కిట్లను పంపిణీ చేశారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ సూచనలతో పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం పులివెందుల డీఎస్పీ బుక్కే మురళి చేతుల మీదుగా ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న 23 మంది పోలీస్ సిబ్బందికి టోపీలు, చలువ కళ్లద్దాలు, మాస్కులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లతో కూడిన సమ్మర్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళి మాట్లాడుతూ వేసవి కాలంలో రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ విధులు నిర్వహించడం ఎంతో కష్టతరమైనదని అన్నారు. తీవ్రమైన ఎండలు, వడగాల్పుల ప్రభావం నుంచి సిబ్బందిని కాపాడేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది తరచూ నీరు, ఓఆర్ఎస్ తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి వేసవి కిట్లు అందించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీలకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ జి.ప్రసాదరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది

# ఆర్ఎంపిలు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలి

**సుండుపల్లె, జూన్ 12,ప్రభాతవార్త :**
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలు మేరకు జిల్లా వ్యాప్తంగా ఆర్ ఎంపీ ప్రైవేట్ వైద్యుల గుర్తింపు చికిత్స విధానాలపై శుక్రవారం మండల వైద్యాధికారులు దిలీప్ గుప్త మరియు పర్హా ఖానం మండల కేంద్రంలో అన్ని ప్రధమ చికిత్స కేంద్రాలను తనిఖీలు చేపట్టారు. ఇందులో బాగంగా మండలంలో ఉన్న అన్ని ప్రధమ చికత్స కేంద్రాలను పరిశీలించారు వైద్య పరంగా వచ్చే రోగులకు మెరుగైన చికత్సలు అందాలన్నారు పరిసరాలను పరి సుబ్రంగా ఉంచుకోవాలన్నారు. అత్యవసర ఆరోగ్య సమస్యలు ఉంటే మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలన్నారు. ఆర్ ఎం పి లు ప్రధమ చికిత్స మాత్రమే చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అలివేలమ్మ సదాశివారెడ్డి రామయ్య పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

## బహుజన యువసేన నాయకులు

**మదనపల్లె, జూన్ 12 ప్రభాతవార్త :**
మదనపల్లె పట్టణంలో ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో జరుగుతున్న ఫీజులు దోపిడి, నిబంధనల ఉల్లంఘనలు, అక్రమ యూనిఫాం పుస్తకాల విక్రయాలు, అనుమతులు లేకుండా తరగతుల నిర్వహణ వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన డిమాండ్ చేసింది. ఈ మేరకు బహుజన యుసేనన అధ్యక్షులు పునీత్‌కుమార్ స్థానిక డిఈఓ కార్యాలయంలో జిల్లా అదనపు విద్యాఖాధికారి హరికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులను తీవ్రంగా ఆర్థికంగా దోపిడి చేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక తనికీలు నిర్వహించి, అక్రమాలకు పాల్పడుతున్న పాఠశాలలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న దృశ్యం

# దోమల నివారణకు చర్యలు



**సుండుపల్లె, జూన్ 12, ప్రభాతవార్త :**
మలేరియా మాసోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధి లోని, కె. జి. బి వి హాస్టల్, ట్రైబల్ హాస్టల్స్, ఎస్ సి, మరియు బి. సి, మరియు గుట్టకింద రాచపల్లి, లోని ఎస్. సి, బాలుర, ఎస్.సి బాలికల వసతి గృహల లో పిల్లల ఆరోగ్య సంరక్షణ నిమిత్తం, డెంగు, మలేరియా, చికన్ గుణ్య, మెదడువాపు, జ్వరాలు రాకుండా దోమల నివారణ కొరకు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అరిఫుల్ల ఆదేశాల మేరకు ఆల్ఫా సైఫర్ మైత్రిన్ రాసాయాణాన్ని పిచికారి చేయడము జరిగింది. ఈ కార్యక్రమం కు డాక్టర్ ఫర్హ ఖానం, డాక్టర్ దిలీప్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్, ఎస్. దాస్, సి. హెచ్.ఓ.. రామకృష్ణ యాదవ్, బిజీ రాచపల్లి ఆరోగ్య విస్తరణ అధికారి శివారెడ్డి, హెల్త్ సూపర్వైజరు సదాశివసరెడ్డి రామయ్య హాస్టల్స్ వార్డెన్స్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..

**బ్రహ్మంగారిమఠం జూన్ 12 ప్రభాతవార్త**
మండల పరిధిలోని వ్యవసాయ రైతులకు, వివిధ రకాల విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి రెండవ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు బద్వేల్ ఏడిఈ కుళాయప్ప, బి.మఠం ఏఈఈ రవిశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ రైతులకు, విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం కోసం బ్రహ్మంగారిమఠం, మల్లెపల్లె, టి.చౌదరివారిపల్లె, డి. అగ్రహారం తదితర నాలుగు 33/11 కె.వీ. సబ్ స్టేషన్ల నందు మరమ్మత్తు పనులు చేపట్టే క్రమంలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించగలరని వారు తెలిపారు.

# ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలి

**బద్వేలు, జూన్ 12, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలో జరుగుతున్న భూ, మట్టి, ఇసుక మాఫియాలపై ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు వైఎస్సార్ కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం బద్వేలు నియోజకవర్గంలోని పోరుమామిళ్లలో నిర్వహించిన "ఒక నియోజకవర్గం – నాలుగు పర్యటనలు, పరిష్కార వేదిక" కార్యక్రమంలో పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ నేతృత్వంలోని బృందం జాయింట్ కలెక్టర్‌ను కలిసి పలు అంశాలను ప్రస్తావించింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, కొందరు వందలాది ఎకరాల్లో గెస్ట్ హౌస్‌లు, పండ్ల తోటలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వినతిపత్రంపై స్పందించిన జాయింట్ కలెక్టర్, మట్టి, ఇసుక అక్రమాలపై సమగ్ర విచారణ నిర్వహించి రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆర్డీవోతో పాటు సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బీఈడ్ కళాశాలల తనిఖీల పేరిట భారీ అవినీతి..

**ఎడ్యుకేషన్ జూన్ 12 ప్రభాతవార్త :**
బీఈడ్ కళాశాలల తనిఖీల పేరిట జరిగిన అక్రమాలు, అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం కడప నగరంలోని ఐటీఐ సర్కిల్ వద్ద ఆందోళన నిర్వహించారు. బోగస్ బీఈడ్ కళాశాలలకు యోగి వేమన విశ్వవిద్యాలయం (వైవియు) అధికారులు అండగా నిలుస్తున్నారని ఆరోపిస్తూ విద్యార్థి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న మాట్లాడుతూ, వైవియు అనుబంధ పరిధిలో కొనసాగుతున్న పలు బీఈడ్ కళాశాలల్లో సరైన భవనాలు, అర్హత కలిగిన అధ్యాపకులు, విద్యార్థులు లేకపోయినా అన్నీ సక్రమంగా ఉన్నట్లు తనిఖీ నివేదికలు సమర్పించడం వెనుక భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. ఈ అంశంపై యోగి వేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా, నగర నాయకులు మనోజ్, మహేశ్, దుర్గేష్, ఉపేంద్ర, ఖాసీం, ఆరిఫ్, గణేష్, ఓబులేసు, హరినాథ్, లక్ష్మణ్, రాజకుమార్, నాగరాజు, నాగేంద్ర, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ ముస్సిపల్ కమిషనర్‌గా ఎం. కృష్ణ

**బద్వేలు అర్బన్ ,జూన్ 12, ప్రభాతవార్త**
బద్వేల్ పురపాలక సంఘం నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఎం. కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం కమిషనర్ ఎం. కృష్ణకు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పారిశుద్ధం, తాగునీటి సరఫరా, ప్రజా సమస్యలు తదితర అంశాలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు సూచించారు.. కొత్త కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం. కృష్ణకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలిపారు.

# యాజమాన్యం చేసిన మోసానికి
# మహిళలు నిరసన

**ప్రొద్దుటూరు క్రైం, జూన్ 12, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పట్టణాన్ని రెండో మైసూరుగా పిలుచుకుంటారు. అటువంటి ప్రొద్దుటూరు పట్టణంలో శుక్రవారం జ్యువెలర్స్ వద్ద యాజమాన్యం చేసిన మోసానికి మహిళలు ఎనిరసన తెలిపారు. జ్యువెలర్స్ యాజమాన్యం స్థానిక మహిళలు ఖాతాదారుల నుంచి నెల వారి వాయిదా పద్ధతిలో డబ్బులు వసూలు చేసి తమకు బంగారు నగల స్కీం రూపంలో ఇస్తామని తెలిపారు. గడువు ముగిసినా కూడా తమకు బంగారు ఇవ్వలేదని కాలయాపన చేస్తున్నారని మహిళలు తీవ్ర ఆందోళన చెందారు. తాము కష్టపడి దాచుకున్న డబ్బును జ్యువెలర్స్ వారికి ఇచ్చి మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జ్యువెలర్స్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బంగారు దుకాణం వద్ద పోలీసులను మహిళలు వేడుకున్నారు.

# రాజకీయ చరిత్రలో వెన్నుపోటు పొడవడమే చంద్రబాబు నైజం

## వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జమ్మలమడుగు నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహారెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 12 ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ చరిత్రలో మోసం చేసి ప్రజలకు వెన్నుపోటు పొడవడమే ఆయన నైజం అని జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన ర్యాలీని శుక్రవారం స్థానిక నివాసం వద్ద ప్రారంభించిన ఆయన, రెండేళ్ల పాలనలో ప్రజలకు చెప్పుకోదగ్గ ప్రయోజనాలు అందలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ చరిత్రలో వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు నాయుడు నిదర్శనంగా నిలిచారని విమర్శించారు. 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను నిరాశపరిచారని, 2024 ఎన్నికల్లో కూడా బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చారని అన్నారు. ప్రజలకు ఎంతో ఆశలు కల్పించిన "తల్లికి వందనం" పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని, అర్హులైన అనేక కుటుంబాలు ఇంకా లబ్ధి కోసం ఎదురుచూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే కొత్త పింఛన్ల మంజూరులో జాప్యం జరుగుతోందని, అర్హులైన పలువురికి ఇప్పటికీ పింఛన్లు అందడం లేదని తెలిపారు. ఎన్నికల సమయంలో విస్తృతంగా ప్రచారం చేసిన "సూపర్6" హామీలు కూడా అమలుకు నోచుకోలేదని, మహిళలు, యువత, రైతులు, విద్యార్థులు ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో అభివృద్ధి కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితుల మధ్య ఉన్న తేడాను గమనించాలని ప్రజలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి తప్పుడు హామీలను నమ్మకుండా ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని, కూటమి ప్రభుత్వానికి తమ ఓటుతో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో పార్టీ నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి, చాడా ఓబుళరెడ్డి, మురళీ కృష్ణ, కందుల కిరణ్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.




# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

**వేంపల్లె:జూన్ 12 ప్రభాతవార్త**
మండలంలో ఈనెల 15న జరగనున్న ఎలక్టోరల్ రోల్ ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు వేంపల్లె తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇటీవల యూపీ, బీహార్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో అడ్డగోలుగా 75 లక్షల ఓట్లు తొలగించారని గుర్తు చేస్తూ పౌరుల ఓటు హక్కును తొలగించే అధికారం ఏ ప్రభుత్వానికీ లేదని ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కో కన్వీనర్ దాదా పీర్ పేర్కొన్నారు. ఒకవేళ ఒక వ్యక్తికి ఒకటికి పైగా ఓట్లు ఉంటే ఒక ఓటుకు పరిమితం చేసి మిగతావి తొలగించాలని, అలాగే ఓటరు కార్డులో తల్లిదండ్రులు, అత్తమామలు, భర్త పేర్లు, వార్డు లేదా ఊరు మారినప్పుడు మార్పులు చేర్పులు చేసేందుకే ఎస్ఐఆర్ ప్రక్రియ ఉద్దేశించబడాలని సూచించారు. అసలు ఓటే లేకుండా చేసే ప్రక్రియ జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల ఆప్ సభ్యులు ఎస్ఎండీ గౌస్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.



# బిఎల్వోలకు కిట్లు పంపిణీ

**దువ్వూరు, జూన్ 12, ప్రభాతవార్త:**
ఈ నెల 15వ తేదీ నుంచి జరిగే సర్ ఓటర్ల జాబితాకు సంబంధించి పోలింగ్ బూత్‌ల ఓటర్ల జాబితాను తయారు చేసే సిబ్బందికి స్థానిక తహసిల్దార్ సంజీవరెడ్డి కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 15వ తేదీ చేపట్టే సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించాలని, ఓటర్ల జాబితాలో నమోదైన ఓటరు గ్రామంలో ఉన్నాడా లేదా వేరే ప్రాంతంలో ఎక్కడైనా నివసిస్తున్నాడా ముందు ఆ విషయాన్ని గమనించి నమోదు చేసుకోవాలన్నారు. ఎక్కడైనా ఓటరుకు ఒక్క చోట మాత్రమే ఓటు హక్కు నమోదై ఉండాలని ముందు ఆ విషయాన్ని చూడవలసిన బాధ్యత బిఎల్ఓదే అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సర్ ప్రణాళికను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ఇందులో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏదైనా అవగాహన లేక పోతే తమ దృష్టికి వస్తే వాటిని సరిచేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. 15వ తేదీ నుండి ఓటర్లు, ఇళ్ల మ్యాపింగ్ ను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, ఆర్ఐ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.



